# ముగిసిన డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్



**మహబూబ్‌నగర్-నవభూమి** : డీఎస్సీ-2024 రాత పరీక్షా ఫలితాల్లో 1:3కి ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ముగిందని అధికారులు శనివారం సాయంత్రం 7:40గంటలకు అధికారికంగా వెల్లడించినా.. అభ్యర్థులు మాత్రం పరేషాన్‌లోనే ఉన్నారు. ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 1 నుంచి 5వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ఉండగా.. ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ జాబితాలు నిర్దేశిత వెబ్‌సైట్‌లో గడువు ముగిసినా పొందుపర్చకపోవడం, స్పోర్ట్స్ కోటా కింద జీవో నం.74, 107 ప్రకారం ఉద్యోగాలు ఇస్తామని చెప్పినా.. అధికారులు వాటిపై పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. 2008 డీఎస్సీకి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాలకు మైదాన ప్రాంతాల వారిని పిలిచారంటూ ఏజెన్సీ ఏరియా గిరిజన హక్కుల పరిరక్షణ సమితి నాయకులు డీఈవో రవీందర్‌ను డైట్ కళాశాలలో కలిసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో నాన్ ఏజెన్సీ అభ్యర్థుల పేర్లు ప్రకటించారని, అధికారులు సైతం 1:3 నిష్పత్తిలో భాగంగా ఇప్పుడు మైదాన ప్రాంత గిరిజనుల ధ్రువపత్రాలు పరిశీలన చేశారని ఆరోపించారు. ఆయా ధ్రువపత్రాలపై నిజనిర్ధారణ చేసి ఏజెన్సీ గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. ఏజెన్సీ గిరిజనులకు సంబంధించిన 18 మంది జాబితాను డీఈవోకు అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 243 ఉపాధ్యాయ పోస్టులకు 1:3 నిష్పత్తిలో 729 మంది జాబితాలు ఎంపిక చేసి రాష్ట్ర అధికారులు జిల్లా స్థాయికి పం పించాల్సి ఉండగా.. ఈ జాబితాలు వాయిదాల పర్వంలా వచ్చాయి. వీటికి అనుగుణంగానే జిల్లా విద్యాశాఖ అధికారులు ఆన్‌లైన్‌లో నివేదిస్తూ అభ్యర్థులకు సంక్షిప్త సందేశాలు పంపిస్తూ.. ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. మొ త్తం 243 పోస్టులకు 576 మందిని మాత్రమే పిలిచారు. వీరిలోనూ 24 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. 2008 డీఎస్సీ అభ్యర్థులు మొత్తం 361 మందికి గాను 175 మంది మాత్రమే హాజరయ్యారు. 186 మంది గైర్హాజరు అయ్యారు. చిన్నపాటి ఉద్యోగాలకే క్యూ కడుతున్న నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగానికి పిలిచినా రాలేదా.? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సమాచార లోపమా? జాబితా రాకపోవడమా? ఈనెల 9న డీఎస్సీ 2024 వారికి నియామక పత్రాలను అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైన వారికి మా త్రమే పోస్టులు కేటాయిస్తారా, రాని వారి పరిస్థితి ఏ మిటని, పూర్తిస్థాయిలో వారికి సమాచారం అందిందా అనే ప్రశ్నలుగా మిగిలాయి. ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్‌లో 20పోస్టులు జిల్లాలో ఉండగా 1:3 ప్రకారం 60 మంది అభ్యర్థులను పిలవాలి. మరి ఈ జాబితాలు ఏమయ్యాయనే సందేహాలు ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగులను వేధిస్తున్నాయి. ఈ విషయంపై డీఈవో రవీందర్‌ను సంప్రదించగా, ఉ న్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు సా గుతామన్నారు. ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ కో ర్టు కేసు ఉందన్నారు. గడువు ముగిసే సమయానికి 576 మంది అభ్యర్థులకు గానూ 552 మంది హాజరు కాగా, 24 మంది గై ర్హాజరయ్యారని పేర్కొన్నారు. కాగా, 2008 డీఎస్సీకి సంబంధించి 186 మం ది గైర్హాజరు అయ్యారని పేర్కొన్నారు.

# ఆశతో చెంచులు ఎదురుచూపులు



**అచ్చంపేట-నవభూమి** : నల్లమల్ల అటవీ ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం గిరిజన తండాలు, ఏజెన్సీ పల్లెలు అధికంగా ఉన్నాయి. రవాణా సౌకర్యం లేని ఆదివాసి గిరిజన తండాలు ఎన్నో ఉన్నాయి. నల్లమల్ల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచుల పరిస్థితి మరి దారుణంగా ఉంది. అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ చెంచు పెంట, బౌపూర్ చెంచుపెంట, రాంపూర్, మేడి మల్కల, పుల్లాయపల్లి చెంచుపెంట, ఈర్లపెంట, మేడి మొలకల, సంగిడి గుండాల, కొల్లం పెంట, కొమ్మెన్ పెంటలలో అదేవిధంగా మైదాన ప్రాంతాలలో కలిసి అధికారుల లెక్కల ప్రకారం 9,500 మంది చెంచు జనాభా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. అటవీ ప్రాంతంలో నివాసం ఉంటే నాకు చెంచులకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న వటు వర్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే దిక్కు. అత్యవసర సమయంలో వైద్యం అందక చెంచులు చనిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. పాలకులు మారుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ అడవిలో నివసిస్తున్న చెంచులకు వైద్యం అందని ద్రాక్షంగానే మారింది. గర్భిణీ మహిళలు ప్రసూతి సమయంలో ఎన్నో అవస్థలు పడుతుంటారు. పౌష్టికాహారం లోపంతో, రక్తహీనతతో, అనారోగ్యం బారిన పడుతుంటారు. భూమి మీద ప్రాణం ఉన్న ప్రతి జీవి తన జాతి అభివృద్ధి కోసం ఆరాటపడుతుంది కానీ మనిషి సాటి మనిషి జాతి చెంచుజాతి అంతరించిపోతున్నా.. పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. ములుగు జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆ జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఏజెన్సీ ప్రాంతాల కంటైనర్ ఆస్పత్రులను ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల నివాసం ఉటున్న ఆదివాసీలకు అత్యవసర సమయంలో వైద్యం అందుతుంది. ఇదే తరహాలో నల్లమల్ల అడవి ప్రాంతంలో ఏర్పాటు చేస్తే చెంతులకు వైద్యం అందుతుందని ఆయా చెంచుగూడాల ప్రజలు భావిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నల్లమల్లలో కంటైనర్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.






నవభూమి

పాలమూరు

అనుబంధం

07 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# రైతులకు కాంగ్రెస్ మొండిచేయి




**మల్దకల్-నవభూమి** : కాంగ్రెస్ సర్కారు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొందరికే మాఫీ చేసి మొండిచేయి చూపించిందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేత శేఖర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంతునాయకుడు మాట్లాడుతూ.. 9 నెలల్లోనే కాంగ్రెస్ 420 హామీలపై స్పష్టత వచ్చిందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించినా సరిపోయిన బస్సులు లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల జిల్లాలో గులాబీ జెండా ఎగురవేశామని, కొందరు స్వలాభం కోసం పార్టీ మారారన్నారు. అయినా కూడా గ్రామాల్లో బీఆర్ఎస్‌కు ఏ మాత్రం ఆదరణ తగ్గలేదన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉం టామన్నారు. గట్టు ఎత్తిపోతల డిజైన్ మార్చాలని పార్టీ మారిన ఎమ్మెల్యే అంటున్నారని, అలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కర్ణాటకకు మేలు చేసేందుకు ఇక్క డి రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. కార్యక్రమం లో నాయకులు బస్వరాజు, మోనేశ్, జనార్దన్‌రెడ్డి, శేఖర్‌నాయుడు, తిరుమలేశ్, రాజు, ముని, రాము, వెంకటేశ్, బొజ్జయ్య, నాగరాజు, లోకేశ్, కామేశ్ పాల్గొన్నారు.

# మార్కెట్‌కు వచ్చే ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం



**అచ్చంపేట-నవభూమి** : మార్కెట్‌కు వచ్చే ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వం శీకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, టేడర్స్‌తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవ సాయ మార్కెట్‌కు తీసుకువచ్చే ?రైతులకు అన్ని వసతు లు కల్పించాలన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడవ కుండా కవర్స్ ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముం దు పట్టణంలోని ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంలో ఫ్రెం డ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయో?ధుడు, మాజీ కేంద్ర మంత్రి ది వంగత గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా పట్ట ణంలోని టీఎస్జీవో భవనంలో డివిజన్ మాలమహానాడు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూ లమాల వేసి నివాళులు అ ర్పించారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుడిగా సింగరేణి బాంధవుడిగా, కార్మిక పక్షపాతిగా ఆయన ఎనలేని సేవలు అందించార న్నారు. వ్యవసాయ మార్కె ట్ చైర్‌పర్సన్ రజిత, వైస్ చైర్మన్ వెంకటయ్య, నాయ కులు రాజేందర్, రామనా థం పాల్గొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలి పండుగ వేళ పల్లెల్లో ప్రజలకు అందు బాటులో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివిజన్ పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తాగునీరు పారిశుధ్యం, విద్యుత్ వంటి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పంచాయతీ అ?ధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

## సాత్విక రూపిణి.. చంద్రఘంటాదేవి



**అలంపూర్–నవభూమి :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దక్షిణకాశీగా పేరుగాంచిన అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల్లో జోగుళాంబ దేవీ శ నివారం చంద్రఘంటా దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గామాతను పూజించడం వ ల్ల దుష్టశక్తులు దూరమై దేవతాశక్తులు ఆరాధకుడి దరి చేరతాయని భక్తుల నమ్మకం. జపమాల, ఘంట, బాణం, పదునైన ఖడ్గం, శ్వేత పద్మం, పాన పాత్ర త్రిశూలం, ధనస్సు, కమండలం, గద ధరించి మహా లావణ్య శో భతో ప్రకాశించే విధంగా దర్శనమిస్తుంది. ఏర్పాట్లను ఈవో పురేందర్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త లు పర్యవేక్షించారు. శ్రీశైలంలోశ్రీశైలం భ్రమరాంబాదేవీ చంద్రఘంటాదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆదిపరాశక్తుల్లో తృతీయరూపి ణి అయిన చంద్రఘంటాదేవి యుద్ధోన్ముఖురాలై సింహవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమివ్వగా, చంద్రఘంటా సమేతుడైన శ్రీశైలేశుడు రావణ భుజస్కందాలపై విహరి స్తూ భక్త జనాన్ని అలరింపజేశాడని ఈవో పె ద్దిరాజు తెలిపారు. అనంతరం చంద్రఘంటా దేవి సమేతుడైన శ్రీశైలేశుడు రావణ వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. క న్నడ జానపదాలు వివిధ రకాల విన్యాసాల తో ఆద్యాంతం కనులపండువగా సాగింది. ఆలయ దక్షిణ మాడవీధిలో కళారాధన సాం స్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పీఆర్వో శ్రీనివాసరావు, పర్యవేక్షకు లు అయ్యన్న, హర్యానాయక్, ఉన్నారు.

## విదేశాల్లో బతుకమ్మ వేడుకలు అభినందనీయం




**వనపర్తి–నవభూమి :** ఆస్ట్రేలియాలో తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణను చిన్నబుచ్చి, అస్తిత్వాన్ని కించపరచడం, వనరుల ను ఇతర ప్రాంతాలకు తరలించడం వల్లే స్వరాష్ట్రం కోసం పోరాడి సాధించుకున్నామని గుర్తుచేశారు. మన సంస్కృతిని, బతుకమ్మ పండుగను విదేశాల్లో సైతం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాలు నిర్వహిస్తున్న తెలంగాణవాదులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రజలకు కూడా వి షెస్ చెప్పారు. కార్యక్రమంలో నాయకులు అరుణ్‌ప్రకాశ్, ప్రమోద్‌రెడ్డి ఉన్నారు.

## తెలంగాణ కోసం పరితపించిన కాకా

**గద్వాల–నవభూమి :**ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన నాయకుడు జీ.వెంకటస్వామి.. పేదల అభ్యున్నతి కోసం గొంతెత్తిన నాయకుడని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత, మునిసిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్‌లు అన్నారు. శనివారం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఎమ్మెల్యే, ఎంపీగా, కేంద్ర మంత్రిగా పేదల సమస్యల పరిష్కారం కోసం పనిచేశారని అన్నారు. సింగరేణి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన నాయకుడు వెంకటస్వామి అని కొనియాడారు. కాంగ్రెస్ కోసం నిబద్దతతో పనిచేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇసాక్, మధుసూదన్‌బాబు, సీసల వెంకట్‌రెడ్డి, కోటేష్, శెట్టిఆత్మకూర్ లక్ష్మన్, జమ్మిచేడు ఆనంద్, కుర్వ శ్రీనివాసులు, ఆనంద్ గౌడ్, రేపల్లి కృష్ణ, రంజిత్‌కుమార్, మాద్యం రామకృష్ణ, జమ్మిచేడు సురేష్ తదితరులున్నారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



**ఆదిలాబాద్‌–నవభూమి :** దసరా సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో ఆయా ప్రభుత్వ, ప్రయివేటు, కళాశాలలు, పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. బతుకమ్మలను ముస్తాబు చేసి సంప్రదాయ రీతిలో వేడుకలను జరుపుకున్నారు. చిన్నారులు తమచిట్టి చేతులతో బతుకమ్మలను తీసుకురాగా.. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి వేడుకలను ఘనంగా జరిపారు. తీరొక్క పువ్వులతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల జామినిలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు , ఉపాధ్యాయురాళ్లు, గ్రామ యువతుల బతుకమ్మ పాటలతో నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయులు జ్యోతి, జయశ్రీ, లక్ష్మణ్, గంగన్న, పెంటపర్తి ఊశన్న, గ్రామస్తులు ఇందు, యశోద, ప్రతిభ, లలితా, అనూరాధ, వనజ, బిందు, జయశ్రీ పాల్గొన్నారు. మండలంలోని వడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ఏలేటి భూమారెడ్డి, పాఠశాల సిబ్బంది డి.భారతి, లక్ష్మీనారాయణ స్వామి, సుభాష్ నాయక్, అనిత, నాగన్న, కిష్టన్న, ఖాజాబీ, కవిత, క్రాంతి కిరణ్, నయీమ్ ,విద్యార్థులు పాల్గొన్నారు. మండలంలోని బొరిగమ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులాలతో బతుకమ్మలను తయారు చేసి పాటల నడుమ నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుంధతి సురేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రమాకాంత్, గ్రామ పెద్దలు పోశాలు యాదవ్, ఆసిఫ్ ఖాన్, సురేందర్ రెడ్డి, రమేష్, గంగారెడ్డి, ఉపాధ్యాయులు వినోద్ కుమార్, నిఖిలేష్, సాంబన్న, విజయకుమార్, రవితా, త్రివేణి, కృష్ణమోహన్ పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ పర్వదిన సంబరాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాలలో విద్యార్థినీ, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం బోయిని వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలలో ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పులతో బతుకమ్మను చేసి బతుకమ్మ పాటలపై విద్యార్థినులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్ లాల్, ఏంపీఓ స్వప్నషీలా, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని సుంకిడి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ముందస్తుగా బతుమ్మ సంబరాలను నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగు పువ్వులతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామేశ్వరరావు, ఉపాధ్యాయురాలు సుజాత, వాణి, సరస్వతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి, గజానన్, రాంరెడ్డి, సుకుమార్ పెట్కులే, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ రెడ్డి, పీడీ జి.నాందేవ్, సత్యనారాయణ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు. పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల బతుకమ్మలను తయారు చేసుకొని పాఠశాలలో ప్రదర్శించారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలతో సంబరాలను నిర్వహించారు. ఈ బతుకమ్మల పోటీలలో ఆసూరి శ్రీలక్ష్మి పదవ తరగతి విద్యార్థినికి చక్కని బతుకమ్మను అలంకరించినందుకు మొదటి బహుమతి గెలుపొందారు. ఇందులో పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రమేష్, డైరెక్టర్ కీర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని కీర్తన డిగ్రీ కళాశాల ఆవరణలో ముందస్తు బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సాంస్కృతిక విభాగం ఇన్‌చార్జి, ప్రిన్సిపాల్ డా వరప్రసాద్ రావు, వైస్ ప్రిన్సిపాల్ డా గెడం ప్రవీణ్, అధ్యాపకులు బిందు, సౌందర్య, విజయ, సీనియర్ అధ్యాపకులు ఆమోల్, కిష్టారెడ్డి, సాగర్, సంజీవ్, బోధనేతర సిబ్బంది అనికేత్, అర్చన, అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నుంచి పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. విద్యార్థినిలు తీరొక్క పూలు తెచ్చి పాఠశాలలో బతకమ్మలను పేర్చి ఆటలాడి సంబరాలు జరిపారు. తెలంగాణా సంస్కతి సంప్రదాయాలకు ప్రతీక, ప్రపంచంలో నిర్వహించే అతి పెద్ద పూల పండగ బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాల్లు పుష్పలత, బండ శాంకరి, జ్యోతి, మాధవి లత, పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. వివేకానంద పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆడి పాడారు. సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మ విశిష్టతను తెలిపారు. ఆనంతరం నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ సతీశ్ గౌడ్, ఇన్‌చార్జి తిరుపతి గౌడ్ పాల్గొన్నారుజైపూర్ మండలం ఇందారం గ్రామ పంచాయతీ దొరగారిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో జరుపుకున్న బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతి నగదు ప్రోత్సహకాలు అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థిని స్పందన రూ.5 వేల నగదు ప్రోత్సహకం అందుకోగా, పూర్వ విద్యార్థి తల్లి పల్ల సూజాత రూ.3 వేలు ద్వితీయ ప్రోత్సాహకం పొందారు. అదేవిధంగా తృతీయ బహుమతిగా పాఠశాల విద్యార్థి తల్లి కే.స్వర్ణిత, రూ.2 వేల నగదు ప్రోత్సహకం అందుకున్నారు. ఇద్దరు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా చదువులో రాణిస్తున్న ముగ్గురు ఉత్తమ విద్యార్థులతో పాటు ఇతర రంగాల్లో బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తున్న ముగ్గురు విద్యార్థులకు మూడు వరుస బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కల్పన, పాఠశాల పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# హామీలను గాలికొదిలేసిన కాంగ్రెస్

**పర్వతగిరి–నవభూమి :** కాంగ్రెస్ పార్టీ హామీలను గాలికొదిలేసిందని, ఆ పార్టీ పాలనలో ప్రజలు సంతృప్తిగా లేరని ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామంలో ఇటీవల మృతి చెందిన పాలికోజు శంకరయ్య కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. గ్రామంలో కార్యకర్తలతో కొద్ది సేపు మాట్లాడారు. భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదేనని కార్యకర్తలు, శ్రేణులు ధైర్యంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని చెరువులు, కుంటల్లో సాగు నీరు సమృద్ధిగా ఉన్నాయంటే ప్రధానం కారణం కేసీఆర్ సారు ముందు చూపుతో తీసుకున్న గొప్పగొప్ప నిర్ణయాలేనన్నారు. అద్భుతమైన ప్రణాళికతో రైతాంగానికి వందల ఏళ్లు సాగు నీరందించేలా కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసి నిర్మించారని చెప్పారు. రానున్న రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## సూర్యప్రకాశ్‌రావుకు అభినందనల వెల్లువ



**కల్వకుర్తి–నవభూమి :**కల్వకుర్తి మండలం సత్యసాయినగర్ సూర్యలత కాటన్‌మిల్లు బీఆర్‌ఎస్‌కేవీ అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌తో కలిసి శనివారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే మాజీ మంత్రి హరీశ్‌రావును కూడా కలిశారు.కాటన్‌మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా మూడోసారి ఎన్నిక కావడంతో సూర్యప్రకాశ్‌రావును సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చై ర్మన్ సత్యం, బీఆర్‌ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు మధు, విజయ్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు మల్లేశ్, బాలయ్య, రాజు, కిశోర్‌రెడ్డి, లింగం ఉన్నారు.

## మందులు అందుబాటులో ఉంచాలి



**మానవపాడు–నవభూమి :** గ్రామాల్లో పశుసంపద పెంచాలని, దీనికి ప్రతీ రైతు కృషి చేయాలని ప్రభుత్వం ప్రకటనలు జారీ చేస్తోంది.. కానీ పశువులకు రోగాలు వస్తే మాత్రం మందులు పంపిణీ చేయడం లేదని రైతులు వాపోయారు. మందుల పంపిణీ కోసం శనివారం మండల కేంద్రంలోని పశువైద్యశాల ముందు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో ప్రతీరోజు పశువులకు అనేక రోగాలు సంభవిస్తున్నాయి.. ఎద్దులకు ప్రస్తుత వాతావరణం కారణంగా లివర్ నొప్పులు, నట్టల సమస్య, రోడ్లపై నడిచి కాళ్ల నొప్పులతో జీవాలు ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి పశువులతో వస్తే మందులు లేవని వైద్య సిబ్బంది చెబుతున్నారని వాపోయారు. ప్రతీరోజు ప్రైవేటు దుకాణాలకు వెళ్లి మందులను కొనుగోలు చేస్తున్నామన్నారు. మరోవైపు పశువైద్య సిబ్బంది కార్యాలయానికి ఇష్టానుసారంగా వచ్చి పోతున్నారని, ఒక్కోసారి మధ్యాహ్నం వరకే తెరిచి ఉంచుతారని పేర్కొన్నారు. అధికారుల తీరును నిర సిస్తూ కార్యాలయం ముందు రైతులు బైఠాయించారు. జీవాల రోగాల నివారణ కోసం మందులు లేవని చెప్పడం కంటే వైద్యశాలను మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జేడీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మందుల కొరత కు బడ్జెట్ లేకపోవడమే కారణమని, వారం రోజుల్లో వైద్యశాలకు మందులు పంపిణీ చేస్తా మని చెప్పారు. దీంతో శాంతించిన రైతులు చిన్న భీమిరెడ్డి, శివ, మల్లి, రాజు, శరత్, వీరేష్, నాగరాజు, రాముడు అక్కడ్నుంచి వెళ్లిపోయారు.

## చేనేత క్లస్టర్‌ను వినియోగించుకోవాలి

**రాజోలి–నవభూమి** : చేనేత క్లస్టర్ స్కీంను వినియోగించుకోవాలని జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ గోవిందయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబాభవాని ఫంక్షన్‌హాల్‌లో రాజోలి చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్ చార్జి అధ్యక్షుడు దోత్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో క్లస్టర్ సభ్యుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 400 మంది చేనేత కార్మికులకు గాను డిప్ పద్ధతి ద్వారా 195 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న చేనేత క్లస్టర్ పథకాన్ని కార్మికులు వినియోగించుకోవాలని కోరారు. పథకానికి ఎంపి కైన కార్మికులు తమ వాటాగా పది శాతం రూ.2400 ప్రభుత్వానికి చెల్లిస్తే ప్రభుత్వం 90 శాతం వాటాతో కార్మికులకు ఆధునిక యంత్రాలను పంపిణీ చేస్తుందని తెలిపారు. అదేవిధంగా రాజోలి, అలంపూర్, కొర్విపాడు గ్రామాలకు కలిసి మరో క్లస్టర్ మంజూరు అయ్యిందని, త్వరలో అదికూడా ప్రారం భించి, చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. చేనేత రుణమాఫీకి సంబంధించి జీవో విడుదల కావల్సి ఉందని అన్నారు. కార్యక్రమంలో ఏడీవో రామేశ్వర్‌రెడ్డి, సీడీఈ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దస్తగిరి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# వరంగల్ చుట్టూ ఏర్పాటవుతున్న రిసార్టులు





**హనుమకొండ–నవభూమి :** ఒకప్పుడు నగర ప్రజలు సేద తీరాలంటే ఏ పార్కుకో, సినిమాకో వెళ్లేవారు. కుటుంబంతో కలిసి ఆనందంగా గడిపేవారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. పట్టణీకరణ వేగంగా విస్తరిస్తున్నది. దీనికి తోడు డబ్బు సంపాదనే ధ్యేయంగా ప్రజలు ఉరుకులు, పరుగుల జీవితాన్ని గడుపుతున్నారు. ఎప్పుడో సేద తీరాలనుకుంటే సరైన ప్రదేశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణాల్లో ఖాళీ ప్రదేశాలు మాయమై కమర్షియల్ కాంప్లెక్స్‌లు వెలుస్తున్నాయి. పోనీ ఎక్కడికైనా టూర్ వెళ్దామంటే సెలవు దొరకక, సమయం సరిపోక ఆ ఆలోచనను విరమించుకుంటున్నారు. కనీసం వీకెండ్‌లోనైనా దగ్గరలోని పర్యాటక ప్రదేశాలకు వెళ్లేందుకు ప్లాన్ వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే కొందరు రిసార్ట్ కల్చర్‌ను పరిచయం చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాతి నగరంగా.. విద్యా కేంద్రాలకు నెలవుగా ప్రసిద్ధి చెందిన వరంగల్ చుట్టూ అందమైన అలంకరణలు.. ఆహ్లాదకరమైన వాతావరణంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే నగరం వెలుపల వెలసిన 20 వరకు రిసార్ట్‌ల్లో సేద తీరేందుకు నగర ప్రజలు క్యూ కడుతున్నారు. పార్టీలు, శుభకార్యాలు జరుపుకొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా పేరున్న వరంగల్ మరింత విస్తరిస్తున్నది. పెద్ద ఎత్తున విద్యా సంస్థలు ఏర్పాటవుతుండడంతో వీటిల్లో చదువుకునేందుకు దేశ, విదేశాల నుంచి విద్యార్థులు వస్తున్నారు. ఇవి కాకుండా ఐటీ పరిశ్రమలు, ఇతరత్రా వ్యాపార, వాణిస్య సంస్థలు తమ బ్రాంచ్‌లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి. దీంతో ఇక్కడి వారితో పాటు వేల సంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపార వేత్తలు నగరంలో నివాసముంటున్నారు. వీరంతా కుటుంబాలతో సేద తీరేందుకు సెలవు దినాల్లో హైదరాబాద్‌కు పయనమవుతున్నారు. వీరి అవసరాలను పసిగట్టిన మామిడి తోటల యజమానులు రిసార్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వరంగల్ నగరానికి 20 కిలోమీటర్ల పరిధిలో సుమారు 600 ఎకరాల్లో పలువురు రైతులు, వ్యాపారులు, అధికారులకు సంబంధించిన మామిడి తోటలున్నాయి. వీటి ద్వారా ఏటా పంట మాత్రమే తీసుకునే వారు. ఆ తోటల్లోనే మరింత ఆదా యం కోసం మామిడి చెట్లను తొలగించకుండానే రిసార్టులను తీర్చిదిద్దుతున్నారు. స్విమ్మింగ్ పూల్స్, అందమైన గదులు, గ్రామీణ సంస్కృతి ఉట్టి పడే వాతావరణంతో ఆకట్టునేలా ఏర్పా ట్లు చేస్తున్నారు. వ్యవసాయ పనిముట్లు, చిన్నారుల ఆట వస్తువులను అందుబాటులో ఉంచుతున్నారు. అందమైన పలు విగ్రహాలు, సువాసన వెదజల్లే పూల చెట్లు పెంచుతున్నారు. చిన్నచిన్న పార్టీలు, శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా హాళ్లను సైతం నిర్మిస్తున్నారు. సెలవు దినాల్లో సందడే..నగరం చుట్టూ నిర్మించిన పలు రిసార్టుల వివరాలను సోషల్ మీడియా వేదికగా యాజమానులు ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో సెలవులు, వీకెండ్‌ను ఎంజాయ్ చేసేందుకు నగర వాసులు అక్కడికి వెళ్తున్నారు. కొందరు కుటుంబాలతో జాలీగా గడిపి వస్తుండగా మరికొందరు స్నేహితులతో వెళ్లి వస్తున్నారు. ఇంకొందరు చిన్న చిన్న పార్టీలు చేసుకుంటుండగా, కొందరు బర్త్‌డేలు, ఎంగేజ్‌మెంట్లు తదితర శుభకార్యాలను ఇక్కడే ప్లాన్ చేసుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ కంపనీలు తమ వ్యాపార సమావేశాలను కూడా రిసార్టుల్లోనే నిర్వహిస్తున్నాయి. ప్రశాంతంగా, పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరంగా ఉండే ఈ రిసార్ట్‌లకు ప్రాధాన్యత పెరుగుతున్నది. కొన్ని రిసార్టుల్లో రుచికరమైన ఆహారాన్ని కూడా అందిస్తున్నారు. ప్రస్తుతం ఇవి ప్రారంభ దశలోనే ఉండడంతో చార్జీలు కూడా తక్కువగానే ఉన్నట్లు చెబుతున్నారు. ఇప్పుడిప్పుడే అలవాటవుతున్నారు. గతంలో వారాంతపు సెలవులను ఎంజాయ్ చేసేందుకు వందలాది మంది హైద రాబాద్‌కు వెళ్లేవారు. ప్రస్తుతం మన దగ్గర కూడా రిసార్టులు ఏర్పాటు కావడంతో ఇప్పుడిప్పుడే వచ్చేందుకు అలవాటు పడుతున్నారు. ప్రకృతిలో సేద తీరాలనుకునే వాళ్లు రిసార్టులను ఎంచుకుంటున్నారు. ఫంక్షన్ హాళ్లలో చేసుకునే శుభకార్యాలకు ఇలా వచ్చి అలా వెళ్తారు. ఇక్కడ మాత్రం బంధువులందరితో కలిసి రెండు, మూడు రోజులుండి వెళ్తున్నారు.

# వయోవృద్ధులు భావితరాలకు మార్గదర్శకులు: కలెక్టర్ వెంకటేష్

**వాంకిడీ–నవ భూమి న్యూస్**వయోవృద్ధులు భావితరాలకు మార్గదర్శకులని, వారి సంక్షేమం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రెడ్డి భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశా మందిరంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల అవగాహన, వినోదాల వారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు. వయోవృద్ధులను కాపాడుకోవాలని, వారి పట్ల గౌరవభావం కలిగి ఉండాలని, వారి శ్రేయస్సు కొరకు అందరం కృషి చేద్దామని అన్నారు. వయవృద్ధులకు వారి హక్కులను తెలియజేసి సంక్షేమ చట్టాలపై అవగాహన కల్పించాలని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న వృద్ధాశ్రమాలలో వృద్ధులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, 27న వాకతాన్ ర్యాలీ, 28న తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం, ఆరోగ్య రక్షణ పై అవగాహన కార్యక్రమాలు, 29న గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులతో తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టంపై అవగాహన జరిగింది.

కార్యక్రమాలు, 30వ తేదీన అంగన్వాడీ కేంద్రాలలో గ్రాండ్ పేరెంట్స్ డే, మానవ సంబంధాలు–విలువలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో పెద్ద సంఖ్యలు వయోవృద్ధులతో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా స్థాయి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు వయోవృద్ధుల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలను సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం అందరితో వయోవృద్ధుల సంక్షేమ ప్రతిజ్ఞ చేయించి ప్రత్యేక కార్యక్రమాలు సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యులు గుండ శంకర్, పెద్దింటి లక్ష్మణరావు, విజయ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# సేవే నా ధ్యేయం

- నిరుపేదలే నా ఆత్మీయులు
- పుట్టిన జిల్లా రుణం తీర్చుకోవడం కోసమే ఈ సేవలు
- డాక్టర్ మోహన్ నాయక్



**మెదక్ ప్రతినిధి నవభూమి:** భూమి మీద కి వచ్చామ డబ్బులు సంపాదించామ అనేది నా నైజం కాదని నేను ఎదిగి ఎన్నో సంస్థలకు అధిపతినయ్యానో అలాగే నా వంతు నేటి సమాజంలో ఎంతో మంది నిరుపేదలు సహాయం చేయాలనే ఓ దృక్పథంతో సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు నీల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని పెద్దబజార్ లో గత వారం రోజుల క్రితం మెదక్ జిల్లా కేంద్రంలో మృతి చెందిన గోపాల్ కుటుంబ సభ్యులను నీల ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ పరామర్శించారు. అనంతరం వారికి నెల సరిపడా నిత్యావసర వస్తువుల తో పాటు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఆతర్వాత ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను పుట్టిన జిల్లా కు ఎంతో కొంత రుణం తీర్చుకోవాలనే దృక్పథం తో ఈ సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. అలాగే నిరుపేదలు ఎవరైనాపెళ్లి చేసుకుంటే నా వంతుగా పుస్తెమట్టెలు అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే నిరుపేద కుటుంబంలో ఎవరైనా అకాల మరణం చెందితే వారికి తోచినంత సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సహాయ కార్యక్రమం గత సుమారు ఎనిమిది మసాలా నుండి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వారి తదితరులు ఉన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్



**నర్సాపూర్ నవభూమి:** కౌల్చారం మండలం పోతాంశెట్టిపల్లి, గ్రామంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శ్రీ దుర్గా భవాని మాతను రాష్ట్ర బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ పాడి పంటలతో, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాని , బూత్ అధ్యక్షులు మురళి మైపాల్ భవాని కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గాబి సుహాసిని రెడ్డి ఎన్నికైనందున అంబరాన్నింటిన సంబరాలు



**కౌడిపల్లి (నవ భూమి):-** మండల కేంద్రం సంబంధించినటువంటి కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి వచ్చే సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంలోని నాయకులు సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, చందన్ కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల యువజన నాయకులు గ్రామస్తులు గంధాల చైర్మన్గా ఎన్నికైన నందున రావడంతో హాస్యం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఓబన్న సేవలు గుర్తించాలి

## కౌల్చారం వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు



**నర్సాపూర్ నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర ఓబన్న సేవలు గుర్తించి, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ కోరినట్లు కౌల్చారం మండలం వడ్డెర సంఘం అధ్యక్షుడు జరిపేటి రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జగద్గిరిగుట్టలో వడ్డెర సంఘం సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర %వీదీజ% చైర్మన్ జేరిపేటి జైపాల్, వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తిరి మారయ్య, స్థానిక కార్పోరేటర్ దండుగుల జగన్ తో పాటు కౌల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపేటి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జరుపేటి జైపాల్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సమకాలీను డని, దేశ స్వాతంత్రం కొరకు తిరుగులేని పోరాటం చేసిన యోధుడని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు రాజీలేని పోరాటం చేసిన ధీరుడు అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ మీద వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షులు కొమ్ము రాజుల శేఖర్, రాష్ట్ర సెక్రెటరీ శివరాత్రి వెంకటేష్, రాష్ట్ర కార్మిక శాఖ నాయకులు కొమ్మరాజల శ్రీనివాస్, కౌల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షులు జరిపేటి రాజు, నాయకులు భాగయ్య, శేఖర్, కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్ర విజయవంతం కావాలి

### ఆకాంక్షించిన మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం

### విమానాశ్రయంలో యాత్రకు వెళుతున్న బాబర్‌కు వీడ్కోలు పలికిన నాయకులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఉమ్రా యాత్ర కోసం విదేశాలకు బయలుదేరి వెళుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించినట్లు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత మామది ఇబ్రహీం పేర్కొన్నారు. ఆదివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీడ్కోలు పలికారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు రఘు అగ్గనూరు బస్వమప్ప, మైనార్టీ నేత ఇబ్రహీం, కబీర్, అలీమ్, సయ్యద్ ఖదీర్, జహీర్, నజీర్, ముబారక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్రా యాత్ర విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. తన ఉమ్రా యాత్ర కోసం ఎంతోమంది తనను సన్మానించి సాగనంపినందుకు బాబర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహారాష్ట్ర సరిహద్దుల్లో తనిఖీలు



**వాంకిడీ-నవ భూమి న్యూస్:** ఆసిఫాబాద్ జిల్లా ఆబ్కారీ పోలీసుల ఆధ్వర్యంలో వాంకిడి మండలంలోని గోయేగాం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఆదివారం సాయంత్రం 5గంటలకు అక్రమ మద్యం రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు ప్రతి వాహనాన్ని ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు.. ఈ సందర్భంగా అబ్కారీ పోలీసులు మాట్లాడుతూ..మహారాష్ట్ర సరిహద్దు కావడంతో మహారాష్ట్ర నుంచి దేశిదారు రవాణా కాకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.. మహారాష్ట్ర మద్యం తెలంగాణ ప్రాంతంలో రవాణా చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎల్ఆర్ఎస్ సర్వే గడువులోపు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఆసిఫాబాద్-నవ భూమి న్యూస్:** ఎల్ఆర్ఎస్ సర్వే నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలోని ఎం.జి.వో. కాలనీలో నిర్వహించిన సర్వేలో పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలోపు ఎల్ఆర్ఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వేలో నిర్దేశించిన అన్ని అంశాలను పరిశీలించాలని సూచించారు. అనంతరం సిర్పూర్ (టి) మండలంలోని వెంకట్రావ్ పేట్ గ్రామ పంచాయతీలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన గడువు లోపల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే పూర్తి చేయాలన్నారు. ఈనెల తొమ్మిదిలోపు సర్వే పూర్తి చేసి నివేదిక పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ సెక్రటరీ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు..

**సంగారెడ్డి బ్యూరో నవ భూమి:** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్పీ చెన్నూరు రూపేష్ ఐపియస్., పోలీసు పరేడ్ గ్రౌండ్లో ఆదివారం ఏర్పాటు చూసిన సద్దుల బతుకమ్మ వేడుకలకు జిల్లా పోలీసు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని, మన ఆచార సంప్రదాయాలకు అద్దంపట్టేల బతుకమ్మ పాటలు, కొలాటలతో ఆడపడుచులు ఆడిన పాడిన బతుకమ్మ వేడుక సంబరాలు అంబరాన్నంటాయి.

ఎస్పీ మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలకు హాజరైన పోలీసు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ప్రజలకు ముందస్తుగా బతుకమ్మ , దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



